ఓటర్ల చేతుల్లోనే దేశ భవిష్యత్

- గద్వాల కలెక్టర్ సంతోష్
- ఆయా గ్రామాల్లో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం
- ర్యాలీలు నిర్వహించిన అధికారులు, నాయకులు

గద్వాల : ఓటర్ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వనపర్తిటౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల, జనవరి 25 : దేశ భవిష్యత్ ఓటర్ల చేతుల్లోనే ఉన్నదని ప్రతిఒక్కరూ తప్పని సరిగా తమ ఓటు హక్కు నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడీహెచ్ కాంప్లెక్స్ నుంచి కృష్ణవేణిచౌక్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు, విద్యార్థులు పాల్గొని ప్లకార్డులు చేతబట్టి ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటర్ నమోదు చేయించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటు అనేది ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదని దేశభవిష్యత్‌ను తీర్చిదిద్దే శక్తివంతమైనా ఆయుధమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని గుర్రంగడ్డ గ్రామం వంటి దివి ప్రాంతాల్లోకి బోటు లైన్ల ద్వారా ఓటర్లు చేరుకోవడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ సంతోష్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, అధికారులు రమేశ్‌బాబు, సరోజ, ఏవో వీరభద్రప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో..

వనపర్తి టౌన్, జనవరి 25 : వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో వేర్వేరుగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మర్రికుంటలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రతిజ్ఞ చేయించి బ్యానర్‌పై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేయించి స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడమే భారత ఎన్నికల కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వనపర్తి జిల్లాలో 2.8లక్షల ఓటర్లు ఉన్నారని, అందులో 50 శాతానికి మహిళా ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు గత ఎన్నికల్లో 205 మందికి హోం ఓటింగ్ కల్పించి నట్లు వారు చెప్పారు. ఓటరుగా నమోదైన ప్రతిఒక్కరు ఎన్నికల్లో పాల్గొని ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదేవిదంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మహానీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో, గాయత్రి బీఈడీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రమణ్యం, వైస్ ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, అధ్యాపకులు శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, పుష్ప, మన్నెం, నాయకులు రాజరాంప్రకాశ్, గిరిరాజాచారి, వెంకటేశ్, అరవింద్, నర్సింహ, వృత్తి విద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులుయాదవ్, మల్లికార్జున్, వలీ, వీరభద్రతయ్య, మోహన్ పాల్గొన్నారు.

ప్రతిపౌరుడు ఓటు హక్కు కల్గి ఉండాలి

అలంపూర్/అలంపూర్ చౌరస్తా, జనవరి 25 : ఓటు మన జన్మ హక్కు, సమాజంలో 18 సంవత్సరాల వయస్సు గల ప్రతి పౌరుడు ఓటు హక్కు కల్గి ఉండాలని అలంపూర్ తాసీల్దార్ మంజుల అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీ నేతలు ర్యాలీ చేపట్టారు. అదేవిధంగా ఉండవల్లి మండల కేంద్రంలో ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతన్న, తాసీల్దార్ హరికృష్ణ, ఎంఈవో అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అయిజ/ఇటిక్యాల మండలాల్లో..

అయిజ/ఇటిక్యాల, జనవరి 25 : ఓటు హక్కు ఒక్క వజ్రాయుధం లాంటిదని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని అయిజ, ఇటిక్యాల తాసీల్దార్లు జ్యోతి, సురేందర్ ఆయా మండలాల్లో వేర్వేరుగా అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఆయా మండల కేంద్రాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 ఏండ్లు పైబడిన యువతీ, యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, నాయబ్ తాసీల్దార్ విమోచన్, ఆర్ఐలు మద్దిలేటి, రజినికాంత్‌రెడ్డి, ఎంపీడీవో అజర్ మొయుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, జనవరి 25 : ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తాసీల్దార్ జుబేర్‌మొహినొద్దీన్, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు నిండిన వారందరు ఓటు హక్కు కోసం ఓటరు నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాల్లో వారు వేర్వేరుగా కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపాల్ కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పెద్ద నర్సన్న, సూర్యప్రకాశ్‌రెడ్డి, అధ్యాపకులు, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మదనాపురంలో..

మదనాపురం, జనవరి 25 : ఓటరుగా నమోదు చేసుకోవడం మన హక్కు అని తాసీల్దార్ అబ్రహం లింకన్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనాపురం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు ఉన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జనవరి 25 : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం శాంతినగర్‌లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఓటు హక్కుపై తాసీల్దార్ ప్రభాకర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్ రావు, ఆర్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

వీపనగండ్ల/రేవల్లి మండలాల్లో..

వీపనగండ్ల/రేవల్లి, జనవరి 25 : ఓటును ఆయుధంగా మార్చుకోని రాజ్యాంగాన్ని కాపాడుకున్నప్పుడే సమసమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తాసీల్దార్ వరలక్ష్మి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారం చేపట్టి ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రేవల్లి మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ కృష్ణకుమార్, ఆర్ఐ కురుమూర్తి, రెవెన్యూ గిర్దావర్ శేకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, సిబ్బంది సువర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, జనవరి 25 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయుల నేతృత్వంలో పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ ప్రదర్శనలు నిర్వహించి ఓటుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, తాసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీవో శ్రీరాంరెడ్డి, కమిషనర్ శశిధర్, నాయకులు, ఉపాధ్యాయులున్నారు.

గట్టులో..

గట్టు, జనవరి 25 : ఓటుహక్కు విలువైనదని, దీన్ని అర్హులైన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని డీటీ శివశంకర్ కోరారు. గట్టులో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

కొత్తకోట, జనవరి 25 : మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతిఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అయ్యన్న, ప్రశాంత్, నెహ్రూ, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా/అలంపూర్, జనవరి 25 : అలంపూర్ నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తను అందుబాటులో ఉండి నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఇటిక్యాల మండలంలోని కోదండాపురం గ్రామానికి చెందిన తిరుపల్‌కి సీఎంఆర్ఎఫ్ కింద రూ.60వేలు, తిరుమలమ్మకు రూ.45వేలు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అదేవిధంగా ఐడోశక్తి జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. వారికి దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వారు ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను శేష వాస్త్రలతో సత్కరించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చల్లా అగస్త్య రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, నీలప్ప, ప్రశాంత్, నాగరాజు, ప్రవీణ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి సంక్షేమ పథకాలు అమలు

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

జెడ్పీసెంటర్, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లాలో ఆదివారం నుంచి అమలు చేయనున్నట్లు కలెక్టర్ బీఎం. సంతోష్ తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం మధ్యాహ్నం పథకాల అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రతి మండలంలో ప్రజాప్రతినిధుల సూచన మేరకు ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయాలన్నారు. పథకాల అమలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారులున్నారు.

పండుగ వాతావరణంలో

ప్రభుత్వ పథకాలను ప్రారంభించాలి

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తిటౌన్, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అన్ని మండలాల ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవో, ఎంఏలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల పథకాలను ప్రతి మండలంలోని ఒక గ్రామంలో జనవరి 26 న మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అర్డీవో సుబ్రమణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనీల్‌కుమార్ జూకంటిని సాధారంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వాగతం పలికారు. శనివారం వనపర్తి జిల్లా న్యాయమూర్తులతో అధికార సమావేశంలో పాల్గొనేందుకు రాగా ఆయనతో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, సంచిత్ గంగ్వార్‌లతో సమావేశమయ్యారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్ యాదవ్, జిల్లా న్యాయమూర్తి ఎంఆర్ సునీత, రజిని, బార్ అసోసియేషన్ నాయకుడు కోటేశ్వర్‌రెడ్డి హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికారు.

ముమ్మరంగా భూమిపూజ, శంకుస్థాపనలు

30వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి టౌన్, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని వివిధ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలను శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై భూమిపూజ, శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇతర నిధులు ఒక్కొక్క వార్డుకు సుమారు రూ.50లక్షల చొప్పున శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్‌చైర్మన్ కృష్ణ, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ శ్రీధర్, సత్యం ఉన్నారు.

గట్టులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

అయిజ : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

వనపర్తిటౌన్ : కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

నేరాలు జరగకుండా చూసుకోవాలి

- డీఎస్పీ మొగులయ్య

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ

అలంపూర్‌చౌరస్తా, జనవరి 25 : నేరం చేస్తే న్యాయపరమైన శిక్ష పడాలని ఎవరిని వదిలే ప్రసక్తే లేదని గద్వాల్ డీఎస్పీ మొగులయ్య అన్నారు. శనివారం ఉండవల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి పలు రికార్డులు, క్రైమ్‌లు, ఎఫ్ఐఆర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు నేరాలకు పాల్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపైనే ఉందన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అలంపూర్ సీఐ రవిబాబు, ఎస్సై మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యాయుడికి జాతీయ స్థాయిలో గుర్తింపు

పుదుచ్చేరిలో ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నాగరాజు

గద్వాలటౌన్, జనవరి 25 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు నాగరాజుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు పుదుచ్చేరిలో నిర్వహించిన దక్షిణ భారత స్థాయి ఉపాధ్యాయ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో ఆరు రాష్ట్రాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి పది మంది ఉపాధ్యాయులను ప్రదర్శనకు ఎంపిక చేయగా వారిలో నాగరాజు ఉన్నారు. ప్రదర్శనలో నాగరాజు సాంఘిక శాస్త్రం విభాగంలో ప్రదర్శన ఇచ్చారు. కాగా దక్షిణ భారత స్థాయిలో పది ఉత్తమ ప్రదర్శనలు ఎంపిక చేశారు. అందులో నాగరాజు ప్రదర్శన ఎంపికైంది. ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు గానూ ఆ రాష్ట్ర స్పీకర్ సెల్వం, విద్యాశాఖ మంత్రి నమశివాయం, విద్యాశాఖ డైరెక్టర్లు ప్రశంసా పత్రాన్ని జ్ఞాపికను అందజేశారు. ఇందుకు గానూ డీఈవో అబ్దుల్ ఘని, ప్రధానోపాధ్యాయుడు వెంకటనర్సయ్యలు ఓ సంయుక్త ప్రకటనలో అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

అయిజ మున్సిపల్ పాలవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

అయిజ, జనవరి 25 : మున్సిపాలిటీ అభివృద్ధికి ఉత్తమ సేవలందించడంలోనే పట్టణ ప్రజల నుంచి ప్రజాప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌లో మున్సిపల్ పాలకవర్గానికి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఐదేళ్లలో పట్టణాభివృద్ధికి విశేష కృషి చేసిన పాలకవర్గానికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దేవన్న దేవన్న మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రోత్సాహంతో అయిజ పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేశామన్నారు. కార్యక్రమంలో అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

విద్యుద్దీపాలతో వనపర్తి కలెక్టరేట్

వనపర్తిటౌన్, జనవరి 25 : గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అందులో భాగంగా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగబోయే సభ, పరేడ్, ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల ప్రదర్శన స్టాల్‌లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా కలెక్టరేట్, ఎస్పీ, ఆర్డీవో కార్యాలయాలను విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఆదివారం ఉదయం 7:45 గంటలకు ఎస్పీ కార్యాలయం, 8:30 గంటల లోపు కలెక్టరేట్, 9 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరణలు చేసి, ప్రభుత్వ పథకాల పంపిణీకి పూర్తి స్థాయిలో సిద్ధం చేశారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

వనపర్తి టౌన్, జనవరి 25 : ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి మల్లి కార్జున్ తెలిపారు. వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ప్రైష్, రెన్యూవల్ ఉపకార వేతనాలు పొందేందుకు మార్చి31వ తేదీ వరకు http://telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్, యాజమాన్య సభ్యులు సమాచారం అందజేయాలని చెప్పారు.

తాత్కాలిక పద్ధతిలో నియామకం

మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో తాత్కాలిక పద్ధతిన నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో టీజీటీ తెలుగు పోస్టుకు అర్హులైన మహిళా నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంఏ తెలుగు, బీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని, ఈనెల 30 సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8106391605 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి

మదనాపురం, జనవరి 25 : చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన ఘటన శనివారం మదనాపురం మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై శేకర్‌రెడ్డి కథనం మేరకు చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన మహ్మద్ షబ్బీర్(53) తన కుటుంబంతో కలిసి కొత్త కోట వచ్చి వంట మాస్టర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. షబ్బీర్ మద్యానికి బానిసై భార్యతో రోజు గొడవ పడేవాడు. వారం కిందట మద్యం మత్తులో ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడ్డి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాక పోయేసరికి బంధువుల ఇళ్లలో వెతకగా అతని ఆచూకీ లభించలేదని మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మదనాపురం మండలంలోని డంపింగ్ యార్డ్ సమీపంలో గల చెట్టుకు లుంగీతో ఉరేసుకొని ఉన్న ఒక శవం లభ్యం కావడంతో పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు మొహ్మద్ షబ్బీర్‌గా గుర్తించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట రాయళ్ల అరెస్ట్

గద్వాలఅర్బన్, జనవరి 25 : మామిడి తోటలో పేకాట అడుతున్న పేకాట రాయళ్లను అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు. ఆయన కథనం మేరకు శనివారం కేటిదొడ్డి మండలంలోని గువ్వలదిన్నెలో ఓ మామిడి తోటలో కొంత మంది పేకాట అడుతున్నట్లు సమాచారం తెలుసుకొని పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేయగా ముగ్గురిని పట్టుకొగా ఇద్దరు పరారైనట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- ఎస్పీ తోట శ్రీనివాస రావు

గద్వాలఅర్బన్, జనవరి 25 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తోట శ్రీనివాస రావు పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంలో ఎస్పీ మాట్లాడుతూ దేశంలో 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, అధికారులు సతీశ్‌కుమార్, నాగేశ్వర్‌రెడ్డి, ఆరీఫ్, వెంకటేశ్ ఉన్నారు.

అర్హులా జాబితా సిద్ధం చేయాలి

- ఆర్డీవో శ్రీనివాస్‌రావు

అలంపూర్‌చౌరస్తా, జనవరి 25 : ప్రభుత్వం ప్రవేశపెట్టన నాలుగు పథకాలు అర్హులైన జబితాను సిద్ధం చేయాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉండవల్లి మండలం బస్వాపురంలో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెడుతున్నందున్న శనివారం ఆర్డీవో శ్రీనివాస్‌రావు మండల స్థాయి అధికారులతో ఉండవల్లిలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారి జాబితా సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతన్న, తాసీల్దార్ హరికృష్ణ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రైతుభరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

పాన్‌గల్, జనవరి 25 : జనవరి 1 తేదీ వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాసుపుస్తకం గల రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజవర్ధ